అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న ఎంపీ సంజీవ్‌కుమార్, మేయర్ బివై.రామయ్య

మండుతున్నాయి...

- 25 శాతం పెరిగిన టపాసుల ధరలు - కొనుగోలుకు సామాన్యుల అనాసక్తి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టపాసుల ధరలు మండుతున్నాయి. గతేడాది కంటే 25 శాతం వరకు ధరలు పెరగడంతో టపాసులను కొనేందుకు సామాన్యులు ఆసక్తి చూపడం లేదు. ధరల పెరుగుదలతో వ్యాపారాలపై ప్రభావం పడే అవకాశం ఉంది వ్యాపారస్తులు అంటున్నారు..

కర్నూలు ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు

దీపావళి అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది కాకపూల వెలుగులు, టపాసుల ఢాం..ఢాం శబ్దాలు. చాలా మంది అవి లేకుండా దీపావళి పండుగ జరుగదు. దీపావళికి కొనుగోలు చేసే టపాసుల ధరలు ఈ ఏడాది మండుతున్నాయి. గతేడాది కంటే 20 నుంచి 25 శాతం వరకూ ధరలు పెరగడంతో సామాన్యులు టపాసులను కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. మరికొంత మంది తక్కువ మొత్తంలో కొనుగోలుతో సరిపెట్టుకుంటున్నారు. చిన్నారుల కోసం 6 రకాల టపాసులు కొనాలన్నా కనీసం రూ.2వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. మధ్య రకం స్పార్కిల్స్(కాకరపూలు) గతేడాది రూ.60 నుంచి రూ.70 ఉండగా ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90 ఉన్నాయి. చిచ్చుబుడ్డి బాక్స్ గతేడాది రూ.150 ఉండగా రూ.200కు పెరిగింది. పెన్సిళ్లు గతేడాది రూ.120 ఉండగా రూ.170కు పెరిగాయి. తాళ్లు గతేడాది రూ.120 ఉండగా ఈ ఏడాది రూ.150కు పెరిగాయి. 1000 వాలా టపాసులు గతేడాది రూ.350 విక్రయించగా ఈ ఏడాది రూ.450కు విక్రయిస్తున్నారు. రూ.500 వెచ్చిస్తే కనీసం 3 రకాలు కూడా రావడం లేదు. అధిక ధరల వల్ల చాలా దుకాణాల్లో ఫ్యామిలీ ప్యాక్‌లు తేవడమే మానేశారు. కర్నూలు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో టపాసుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 100 స్టాళ్లలో టపాసుల విక్రయాలను ప్రారంభించారు. టపాసుల ధరలు పెరగడంతో వ్యాపారాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

బాణాసంచా కొనేటట్టు లేదు

పెరిగిన ధరల వల్ల బాణసంచా కొనే పరిస్థితి లేదు. గత ఏడాదితో పోలిస్తే 10 నుంచి 20 శాతం వరకు ధరలు పెరిగాయి. కనీసం రూ.వెయ్యి పెట్టనిదే ఏం రావడం లేదు. ఉన్న వాటితోనే పిల్లలకు సర్దుకోవాల్సి వస్తోంది.

- హనుమంతు, ఆదోని.

దీపాలకు తగ్గిన గిరాకీ

దీపావళి పేరులోనే ఉండే దీపాలకు గిరాకీ తగ్గింది. అందరూ టపాసుల కొనుగోళ్లకు ప్రాధాన్యతను ఇస్తుండటంతో దీపాలు, మట్టి ప్రమిదల వ్యాపారాలు కొనుగోలుదారులు లేక వెలవెలబోయాయి. గతేడాదితో పోలిస్తే చాలా తక్కువ మొత్తంలో విక్రయాలు జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. కర్నూలు నగరంలోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంతో పాటు మద్దూర్ నగర్, ప్రభుత్వ ఆస్పత్రి పరిసరాలలో దీపాలు, మట్టి ప్రమిదాలు విక్రయించేందుకు చిరు వ్యాపారస్థులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో 20 దుకాణాలు, ఇతర ప్రాంతాల్లో మరో 30 దుకాణాల వరకూ ఏర్పాటు చేశారు. కర్నూలు నగరంలోని శరీఫ్ నగర్, కృష్ణానగర్, కల్లూరు ఎస్టేట్ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఈ దీపాల విక్రయ దుకాణాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది దుకాణాలు పెరగడం, కొనుగోలుదారులు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగలేదు. దీంతో ఈ దీపావళికి నష్టాలు మూటగట్టుకోవాల్సిందేనని వ్యాపారులు చెబుతున్నారు.

వ్యాపారం తగ్గుతుంది

ఈ ఏడాది టపాసుల దుకాణాలు బాగా పెరిగాయి. దీంతో వ్యాపారం కూడా తగ్గే అవకాశం ఉంది. చాలా మంది కొద్ది మొత్తంలోనే కొనుగోలు చేస్తున్నారు.

- ఎం.తులసీరావు, గౌతమ్ క్రాకర్స్, కర్నూలు.

విద్యా వ్యవస్థలో అనేక మార్పులు

- డిజిటల్ ల్యాబ్ ఏర్పాటుకు సహకరిస్తా - కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్

- ఘనంగా అబుల్ కలాం జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులను ప్రభుత్వం తీసుకు వచ్చిందని కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల కల్పన డిజిటల్ విద్యా బోధనకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. శనివారం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భారత రత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ వేడుకలలో ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, నగర మేయర్ బివై.రామయ్య, డిఆర్ఒ కె.మధుసూదన్ రావు, మైనార్టీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, మైనార్టీ సంక్షేమ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత దేశానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. నేటి విద్యార్థులు అధునాతన పద్ధతిలో విద్యను అభ్యసించేలా పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధన ఎంతో అవసరమని, అందుకు ఐదు నెలల లోపు పాఠశాలలలోని డిజిటల్ విద్యాబోధనకు అవసరమైన డిజిటల్ ఎక్విప్మెంట్‌ను ఎంపీ నిధుల నుండి ఏర్పాటు చేస్తానన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు విద్యార్థులు చదువుకునేందుకు అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వంటి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ విద్యార్థుల కొరకు పౌష్టికరమైన ఆహారం రాగిజావను కూడా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. మైనారిటీల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నభిహా ఫర్వీన్, ఏపీఎస్పీ సెకండ్ బెటాలియన్ డిఎస్‌పి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటమే

సర్దార్ బాషకు నిజమైన నివాళి

- ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపు రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటమే ఎస్.సర్దార్ భాషకు నిజమైన నివాళి అని ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపు రెడ్డి అన్నారు. శనివారం ఎస్‌డబ్ల్యుఎఫ్ కర్నూలు మాజీ రీజనల్ అధ్యక్షుడు ఎస్.సర్దార్ బాషా సంస్కరణ సభ కార్మిక కర్షక భవన్లో వివిఎస్.రాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఎస్.సర్దార్ భాష చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యపు రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సర్దార్ భాష ఉద్యోగంలో చేరినప్పటి నుండి మరణించే నాటి వరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ అభివృద్ధి కోసం అంకితమై పని చేశారన్నారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ ఐక్యత పోరాటాన్ని ముందుకు తీసుకు పోవడంలో కార్యకర్తగా, నాయకునిగా ముందుండి పోరాడారన్నారు. ఆర్టీసీలో పని చేస్తూనే ప్రజాతంత్ర పోరాటాలలో తన వంతు పాత్రను పోషించారు. సర్దార్ భాష మరణం ఎస్‌డబ్ల్యుఎఫ్‌కు తీరని లోటని శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం తెలియజేసి నివాళులర్పించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర కోశాధికారి జె.దివాకర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్‌డబ్ల్యుఎఫ్ అభివృద్ధికి సర్దార్ భాష చేసిన కృషిని వివరించారు. సర్దార్ భాష కుటుంబానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. అంజిబాబు, సిఐటియు సీనియర్ నాయకులు బి.రామాంజనేయులు, ఎస్‌డబ్ల్యుఎఫ్ జిల్లా నాయకులు ఎం. ఆంజనేయులు, కేసీ.శేఖర్, ఎస్.ఆర్‌కె.రెడ్డి, ఎస్‌డబ్ల్యుఎఫ్ కర్నూలు 1 డిపో నాయకులు బి. నాగరాజు, శివన్న, హనుమంత రెడ్డి ,కర్నూలు 2 డిపో నాయకులు ఏ. దేవరాజు, ఆర్.ఎల్.నాయుడు, ఎస్.ఏ.సలాం, సర్దార్ భాష కుమారుడు ఎస్. అజర్ కూడా మాట్లాడారు. అనంతరం కోవిడ్ సమయంలో బస్టాండ్ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను తొలగించిన వారిలో మరి కొంతమందిని తీసుకోలేదని వారిని తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి పారిశుధ్య కార్మికులు వినతిపత్రాన్ని అందజేశారు.

సంస్మరణ సభలో మాట్లాడుతున్న నాయకులు

అధికారాల్లేని బాధ్యతలు...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పాఠశాలల్లో దాదాపు 10 సంవత్సరాలకు పైగా ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన మండల ఎంఇఒ-2 పోస్టులు ఇచ్చినా విద్యాశాఖ ఎలాంటి అధికారాలను కట్టబెట్టలేదు. ఇటీవల మండల విద్యాశాఖ అధికారులకు విడుదల చేసిన జాబు చార్ట్‌పై ఎంఇఒ-2లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇద్దరి ఎంఇఒలకు సమాన అధికారాలు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందు విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారికి అదనంగా మరో పోస్టును ఏర్పాటు చేస్తూ ఎంఇఒ-2 నియమించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 55 మంది సీనియర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారు. అక్టోబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం మండల విద్యాశాఖ అధికారి 1, మండల విద్యాశాఖ అధికారి 2లకు సంబంధించిన అధికారాల విభజనపై ఉత్తర్వులను జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం మండల విద్యాశాఖ అధికారి 1 పాఠశాలల పర్యవేక్షణతో పాటు ప్రయివేట్ పాఠశాలల గుర్తింపు ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాల చెల్లింపు ఇతర అంశాలన్నీ వారికి కట్టబెట్టారు. ఎంఇఒ-2కు నాడు-నేడు పనులు చైల్డ్ ఇన్ఫో, అమ్మ ఒడి ఇతర అంశాలకు సంబంధించి పనులను అప్పగిస్తూ ఉత్తరులను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల పట్ల అనేక మంది రెండో మండల విద్యాశాఖ అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాల పాటు అకాడమిక్‌లో పని చేసి ఇప్పుడు కేవలం నాన్ అకాడమిక్ పనులను అప్పగించడం సమంజసం కాదని, విద్యాశాఖ తీరుపై మండిపడుతున్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ యాజమాన్యాలకు చెందిన విద్యాసంస్థలను మూసి వేసి బంద్‌కు సహకరించారు. ఈ బంద్‌కు మద్దతుగా సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.

అవీ..ఇవీ..అన్నీ..

రైతులు సాగు చేసిన పంట పొలాలకు నీరివ్వాలని రాజకీయాలకతీతంగా రైతులు జి.సింగవరం సబ్ స్టేషన్ ముందు మూకుమ్మడిగా ఆందోళనకు దిగారు. విద్యుత్ శాఖాధికారులను సబ్ స్టేషన్ నుంచి బయటికి రాకుండా దిగ్బంధించారు. రిచ్‌మండ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీ వాసులు పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. మీడియాపై నరేంద్ర మోడీ ప్రభుత్వం జరుపుతున్న దాడులకు నిరసనగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరించరాదని చేపడుతున్న పోరాటం 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. డప్పు కళాకారులకు ఇస్తున్న ప్రభుత్వ గుర్తింపు కార్డులకు సంబంధించిన పంపిణీని పాత పద్ధతిలోనే జిల్లా కేంద్రాల నుంచే ఇవ్వాలని సచివాలయాల ముందు ధర్నాలు నిర్వహించి సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కర్నూలులో రైతు గర్జన ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలోని 2,96,739 మంది రైతులకు రూ.122.58 కోట్లు లబ్ధి చేకూరింది. ఆటోడ్రైవర్లపై పోలీసు దాడులను ఆపాలని, ట్రాఫిక్ డీఎస్పీ వైఖరి మార్చుకోవాలని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పన యాత్రకు ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వైసిపి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాయి.

టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న గౌరు చరిత

టిడిపితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు : గౌరుచరిత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు అని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. శనివారం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో బాబు షురిటీ - భవిష్యత్తు గ్యారెంటీ ,రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలకు చంద్రబాబు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి పాణ్యం మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జి గౌరు చరిత రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, మండల నాయకులు నన్నూరు విశ్వేశ్వర రెడ్డి, లక్ష్మి కాంతరెడ్డి, గ్రామ నాయకులు మాజీ ఎంపిటిసి రమణారెడ్డి, కృష్ణయ్య చౌదరి, వేణు గోపాల్ రెడ్డి, పల్లె రమణారెడ్డి, గొల్లశివ, వడ్డే వెంకటేశ్వర్లు, తెలుగు నారాయణ, లొద్దిపల్లే గిడ్డయ్య, సోమయాజులపల్లె సంజీవ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టర్ కెవి సుబ్బారెడ్డిలో ప్రెషర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్



కర్నూలు నగరంలోని డాక్టర్ కెవి సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో 17వ బ్యాచ్ విద్యార్థులకు 16వ బ్యాచ్ సీనియర్ విద్యార్థులు స్వాగతోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నాలుగు రోజులుగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు సాంస్కృతిక అంశాలు నిర్వహించి, విజేతలకు ముఖ్యఅధితులచే మెడల్స్ బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా త్రిపుల్ ఐటి డిఎం డైరెక్టర్ ప్రొఫెసర్ సోమయాజులు ,యోగివేమన యూనివర్సిటీ నుండి ప్రొఫెసర్ రామసుబ్బారెడ్డి, కాలేజీ చైర్మన్ డాక్టర్ కెవి సుబ్బారెడ్డి, కరస్పాండెంట్ , విజయలక్ష్మి, 17వ వార్డు కార్పొరేటర్ కైపా పద్మాలతారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కన్నా కుమార్, ఫ్యాకల్టీ దాదాపు 1500 మంది విద్యార్థులు పాల్గొని డాన్సులు ఆటపాటలతో క్యాంపస్ దద్దరిల్లేలా చేశారు.

కెవి సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలకు న్యాక్ ఎ+ గ్రేడ్ గుర్తింపు

కర్నూలు జిల్లాతో న్యాక్ ఎ+ గుర్తింపు పొందిన తొలి ఫార్మసీ కళాశాల డాక్టర్ కెవి సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాల. ఫార్మసీ కళాశాలలన్నింటికంటే ఎక్కువగా 3.45/4 శాతం సిజిపిఎ పాయింట్లతో ఎ+ గ్రేడ్ సాధించడం ఈ కళాశాల స్థాయిని తెలియజేస్తుంది. ఈ విషయాన్ని నేడు విద్యార్థులతో కలిసి పండుగ వాతావరణంలో సంబరాలు చేసుకున్నారు.

ముస్లింలకు ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి

మైనార్టీల సంక్షేమం , జాతీయ విద్యా దినోత్సవంలో కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హాఫీజ్‌ఖాన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : దేశంలోనే ముస్లింల అభివృద్ధికి పెద్దపీట వేసి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హాఫీజ్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం బహిరంగ సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ... భారతదేశ విద్యా ప్రధాత మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్, ఎంతోమంది మహానుభావులను ఆదర్శంగా తీసుకుని కుల,మత,వర్గాలకు అతీతంగా ముఖ్యమంత్రి ప్రజారంజక పాలన అందిస్తున్నా రన్నారు. 2005లో జస్టిస్ సచార్ కమిటీ నివేదిక ప్రకారం ముస్లింలు చాలా వెనకబడి ఉన్నారని నివేదించారని, ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు. నాడు వైఎస్ఆర్ ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. దాంతో ఎంతోమంది అవకాశాలు పొందారని, ఆ తర్వాత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముస్లిం మైనార్టీలకు రాజకీయ సాధికారత కల్పించారన్నారు. గతంలో చంద్రబాబు ఒక్క ముస్లిం ఎమ్మెల్యేనైనా గెలిపించుకున్నాడా అని ప్రశ్నించారు?. ముస్లింలపై కపట ప్రేమ చూపాడని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తన క్యాబినెట్‌లో ఐదుగురు ఉప ముఖ్య మంత్రులుగా, అందులో మైనారిటీని ఉప ముఖ్యమంత్రిగా చేశారన్నారు. నలుగురు ముస్లిం ఎమ్మెల్యేలు, నలుగురు ముస్లిం ఎమ్మెల్సీలలో ఒక మహిళకు తొలిసారి అవకాశం ఇచ్చారన్నారు. ముస్లిం సోదరులు నలుగురిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించారన్నారు. క్రైస్తవ సామాజికవర్గం నుంచి కూడా ఒకరిని సలహాదారుగా నియమించారన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా సిక్కు, జైన్‌లకు వేర్వేరుగా కార్పొరేషన్లను ఏర్పాటు చేశారన్నారు. 137 కార్పొరేషన్లలో 79 మంది బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీలకు చైర్మన్ పదవులు, 12 మంది మైనార్టీలకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు, అనేకమందికి డైరెక్టర్లుగా ఇచ్చారన్నారు. పదవులలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చారన్నారు. శాసనమండలి డిప్యూటీచైర్మన్ పదవి ముస్లిం మహిళకు ఇచ్చారని, స్థానిక సంస్థలలో అనేకమంది మైనార్టీలకు అవకాశం ఇచ్చారని, గతంలో ఇంతమంది మైనార్టీలు ఏనాడైనా ప్రభుత్వంలో ఉన్నారా అని ప్రశ్నించారు. విద్యార్థులను గ్లోబల్ చాంపియన్‌లుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. హజ్ యాత్రికులపై ఆర్థిక భారం విషయం సిఎం దృష్టికి తీసుకెళితే 24గంటల్లోనే జిఒ రిలీజ్ చేసి ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. 48 గంటల్లో ప్రతి యాత్రికుడి అకౌంట్‌లో రూ.80 వేలు జమ చేశారన్నారు. ముస్లింలకు మేలు చేసినవారిని ఎన్నడూ మరవరని అన్నారు. ఎపిని దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో నాలుగు దశాబ్దాల పాటు సిఎంగా రాష్ట్రాన్ని పాలించే శక్తి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

డప్పుకళాకారుల సమస్యలు పరిష్కరించాలి : కెవిపిఎస్, డికెఎస్

15న చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి .ఆనంద్‌బాబు

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15న చేపట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని కెవిపిఎస్ డప్పు కళాకారుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఓర్వకల్లు ప్రజా సంఘాల కార్యాలయంలో కెవిపిఎస్, డికెఎస్ జనరల్ బాడీ సమావేశం ముద్దయ్య అధ్యక్షతన నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఎండి. ఆనంద్ బాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న , డబ్బు కళాకారుల సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు కష్ణుడు పాల్గొన్నారు. ఆనంద్‌బాబు , నాగన్న మాట్లాడుతూ నేటికీ దళితులు గ్రామ సీమల్లో అణచివేతకు, వివక్షతకు గురవుతున్నారని అన్నారు. గ్రామాల్లో అనేక సంవత్సరాల నుండి సమాచారాన్ని ప్రజలకు అందజేసే డప్పు కళాకారులు, చర్మకారులు, కాటికాపరులు, చెప్పులు కుట్టేవారి వృత్తులు చేస్తూ అట్టడుగు వర్గాలుగా జీవిస్తున్నారని, వారిని ప్రభుత్వాలు ఇప్పటికీ అభివృద్ధి చేసే దిశగా గుర్తించడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయంలో డప్పును కళగా గుర్తించి డబ్బు కళాకారులకు గుర్తింపు కార్డులు, డప్పు, డ్రస్సు, గజ్జలు, పెన్షన్ ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాడిన ఫలితంగా నాటి ప్రభుత్వం డప్పు కళాకారులను గుర్తించి డప్పు, గజ్జలు, డ్రెస్సు, పెన్షన్ ఇచ్చిందన్నారు. ఇప్పుడున్న వైసిపి ప్రభుత్వం అనేక నిబంధనలు విధించి డప్పు కళాకారులను నెలలు సంవత్సరాల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అందుకోసం డప్పు కళాకారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 15న విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభకు డప్పు కళాకారులు, చర్మకారులు, కాటికాపర్లు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. డప్పు కళాకారుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణుడు, రామాంజనేయులు, ఉపాధ్యక్షులుగా స్వాములు, అన్నయ్య, రామాంజనేయులు, సహాయ కార్యదర్శిలుగా గుట్టపాడు రామకృష్ణ, ఉయ్యాలవాడ రామకృష్ణ ,సుధాకర్, స్వాములు కమిటీ సభ్యులుగా నారాయణ, అసమయ్య, దేవరాజు, మాదన్న, శివుడు, ఆటో చంద్ర, లింగమయ్య తదితరులను ఎన్నుకున్నారు.

జర్నలిస్టులకు హరిత బాణసంచా పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

-సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ సూచన

-దీపావళి సందర్భంగా హరిత బాణసంచా పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : రానున్న కాలంలో భవిష్యత్తు తరాల మనుగడ ప్రశాంతంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.శంకర్ శర్మ సూచించారు. కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఆవరణలోని మీడియా సెంటర్‌వద్ద జర్నలిస్టులకు ఆయన హరిత బాణాసంచా(గ్రీన్‌క్రాకర్స్)పంపిణీ చేశారు. డాక్టర్ శంకర శర్మ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా రసాయనాలతో కూడిన బాణసంచాను కాల్చడం వల్ల పర్యావరణ పరిరక్షణకు ముప్పువాటిల్లుతుందన్నారు. రసాయనాలతో కూడిన బాణసంచాలో బేరియం, ఆర్సినిక్ ,లెడ్, మెగ్నీషియం, సోడియం వంటి విషపదార్థాలు ఉంటాయని, బాణాసంచాను కాల్చినప్పుడు అవి వాతావరణంలో కలిసిపోయి మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లేలా చేస్తాయని చెప్పారు. విష రసాయనాలతో కూడిన బాలసంచా కాల్చడం వల్ల మనసుల్లో మెదడు, గుండె, మూత్రపిండాలు, నాడి మండల సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు. వాటి శబ్దం అధికంగా ఉండటం వల్ల శబ్ద కాలుష్యం కూడా ఏర్పడుతుందని చెప్పారు. దీపావళి తోపాటు , ఏ శుభకార్యం జరిగినా బాణాసంచా కాల్చడం పరిపాటిగా మారిందని, దీనివల్ల విష రసాయనాలు విస్తృతంగా వాతా వరణంలో కలిసిపోయి పర్యావరణ కాలుష్యానికి కారణం అవుతున్నాయని చెప్పారు. ఇలాంటి రసాయనాలతో కూడిన బాణసంచా కాల్చడాన్ని నిషేధించారని, వాటికి ప్రత్యామ్నాయంగా హరిత బాణాసంచాను కాల్చ డానికి సూచించారని చెప్పారు. సిఎస్ఐఆర్ తోపాటు జాతీయ పర్యావరణ మండలి సిఫారసు చేసిన హరితబాణ సంచాను మాత్రమే కాల్చాలని చెప్పారు.

కాంగ్రెస్ కార్యాలయంలో అబుల్ కలాం జయంతి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి కార్య క్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జాన్ విల్సన్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు. మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బతుకన్న, బజారన్న, మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రమీల పాల్గొన్నారు.

ఉమ్మడి మేనిఫెస్టో అమలు చేస్తాం

- టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

సమస్యలు తెలుసుకుంటున్న మీనాక్షి నాయుడు

గత టిడిపి ప్రభుత్వంలో ఉన్న సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగిస్తూ జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను అమలు చేస్తామని టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు తెలిపారు. శనివారం ఆదోని మండలం బసాపురం గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకే రంగులు మారుస్తూ ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబును కక్షతో అరెస్టు చేయించి జగన్ శునకానందం పొందారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు పన్నినా 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి సీనియర్ నాయకులు బసాపురం రామస్వామి, సత్తన్న, శివరుద్రయ్య, పరశురాం, రమణ, రంగన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

మిగిలిన ఉపకులాలు కనిపించడం లేదా..?

- తెలంగాణలో మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ మాల మహానాడు నిరసన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నిరసన తెలియజేస్తున్న మాలమహానాడు నాయకులు

మాల, మాదిగలను విడదీయడానికి తెలంగాణలో మాదిగ విశ్వరూప మహాసభకు వస్తున్న ప్రధాని మోడీకి మిగిలిన ఉపకులాలు కనపడలేదా అని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య ప్రశ్నించారు. మోడీ పర్యటనను నిరసిస్తూ శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మల్లికార్జున ఖర్గేకు కాంగ్రెస్ పగ్గాలు అప్పగించి కర్ణాటకలో కనివిని ఎరుగని రీతిలో జయకేతనం ఎగురవేసిన బాధను జీర్ణించుకోలేక తెలంగాణాలో మాదిగలపై కపట ప్రేమను ఒలకబోస్తున్నారని తెలిపారు. జెపి.నడ్డా, అమిత్ షా పదవులను మాదిగలకు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, ప్రత్యేక హోదా గురించి లక్షల మంది రోడ్లపైకి వచ్చినా కనపడడం లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఒక వర్గానికి కొమ్ము కాసి విడగొట్టాడనికి మాత్రం రాష్ట్రానికి వస్తారని దుయ్యబట్టారు. అనంతరం వైఎస్ఆర్ సర్కిల్ నుంచి సోమప్ప కూడలి మీదుగా అంబేద్కర్‌కు వినతి పత్రం ఇచ్చి సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేశారు. మాలమహానాడు నాయకులు రాజోలప్ప, పరమేష్, మునెప్ప, నరసింహులు, గోపాల్, ముని, వెంకటేష్, ఉరుకుంద, బాలు, తుకారాం, కొత్తూరు వీరేష్, హుస్సేని, నరసింహులు, పెద్దయ్య, వీరలింగ పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఆధ్వర్యంలో ముళ్ల కంప తొలగింపు

ప్రజాశక్తి - దేవనకొండ

ముళ్లకంపను తొలగిస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఆర్‌డిటి సేవా సంస్థ ఆధ్వర్యంలో ముళ్లకంపను తొలగించారు. ఎటిఎల్ రియనా ఆదేశాల మేరకు ఆర్‌డిటి, పొదుపు గ్రూపు మహిళలు స్వచ్ఛందంగా ఎస్సీ కాలనీ నుంచి గంజిహల్లి గ్రామానికి, వ్యవసాయ పొలాలకు వెళ్లే దారికి, దళితుల శ్మశాన దారికి ఇరువైపులా ముళ్లకంపను శనివారం తొలగించారు. మహిళలు ప్రతి సోమవారం, మంగళవారం ఒకరోజు శ్రమదానం లాగా 'మన ఊరు.. మనమే బాగుచేసుకుందాం, పరిశుభ్రత పెట్టుకుందాం' అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా సర్పంచి అరుణ్ కుమార్ హాజరయి వారితో కలిసి ముళ్లకంపను తొలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్‌డిటి పొదుపు మహిళలు ఐక్యతతో స్వచ్ఛందంగా గ్రామానికి సేవా చేయాలని, వారిని ప్రశంసిస్తూ, అభినందనలు తెలిపారు. తెర్నేకల్ ఆర్‌డిటి టీం లీడర్ నరసప్ప, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

శ్రీమఠానికి వెండి చెంబు విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠానికి అష్ట లక్ష్మీ రూపాలు గల వెండి చెంబును భక్తులు విరాళంగా అందజేసినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు చెందిన రాఘవేంద్ర పండయ్ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. శ్రీమఠం పరిపాలనా కార్యాలయంలోని మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావును కలుసుకుని 531 గ్రాములు గల రూ.44,410 విలువ చేసే వెండి చెంబును విరాళంగా ఇచ్చారు. వారికి మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను ఓడించండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. ఈనెల 15న విజయవాడలో నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి, దానికి కొమ్ముకాసే పార్టీలను ఓడించాలని కోరారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాటాలకు ప్రజలు, ప్రజాతంత్ర, విద్యార్థి, కార్మిక నాయకులు కలిసి రావాలని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు కరుణాకర్, నరసింహులు పాల్గొన్నారు. **ఆలూరు**లోని బజారీ హమాలీ కార్మికులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి మాట్లాడారు. సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ద్రోహం చేసిన కేంద్ర బిజెపిని గద్దె దించాలని కోరారు. బిజెపికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని తెలిపారు. సిపిఎం నాయకులు నాగరాజు, వీరేష్, గోవర్ధన్, కార్మికులు పాల్గొన్నారు. **హోళగుంద** బస్టాండ్‌లో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ముగింపుగా విజయవాడలో కార్మిక, కర్షక, రైతు, ప్రజా ప్రదర్శన, భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాయకులు ఉల్లిగయ్య, తిమ్మప్ప, సలీం, రాఘవేంద్ర, ఇబ్రహీం, ఎల్లప్ప పాల్గొన్నారు.

గోనెగండ్లలో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

ఆలూరులో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

హోళగుందలో...

15న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 15న జరిగే 'చలో విజయవాడ'లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. శనివారం ఆటోడ్రైవర్ల యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిఒ 21ని రద్దు చేయాలని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 15న జరిగే 'చలో విజయవాడ'లో ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు తిమ్మప్ప, జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.తిమ్మప్ప, కె.ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, రవి, వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శులు హనుమంతు, వెంకటేశ్వర్లు, గోవిందు, రాజు, కృష్ణ, మనోహర్, ప్రభాకర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సిపిఎం బ్యానర్లపైనే ఆంక్షలెందుకు..?

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆదోనిలో వివిధ రాజకీయ పార్టీలు, సినిమా, లాభాలు ఆర్జించే సంస్థలు, షాపు వ్యాపార ప్రకటన బ్యానర్లపై లేని ఆంక్షలు ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం బ్యానర్లపై ఎందుకని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న ప్రశ్నించారు. శనివారం ఆదోనిలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో ఇతర బ్యానర్లు సుమారు 200 వరకు ఉన్నాయని, కేవలం ఈనెల 15న చలో విజయవాడకు సంబంధించిన కేవలం రెండు బ్యానర్లు మాత్రమే ఆటంకంగా ఉన్నాయని మున్సిపల్ (టౌన్ ప్లానింగ్) అధికారులు తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ కేవలం సిపిఎంకు సంబంధించిన రెండు బ్యానర్లు మాత్రమే తొలగించమని టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పి ఉండరని తాము భావిస్తున్నామని తెలిపారు.

సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే : వైసిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎనిమిదేళ్లుగా ఉన్న సమస్యకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పరిష్కారం చూపారని కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో ఉన్న కాలనీలో లోవోల్టేజీ సమస్యతో 8 ఏళ్లుగా ఇబ్బందులు పడుతుండేవారని తెలిపారు. లోవోల్టేజీ సమస్య కారణంగా మోటార్లు, మిక్సీలు, టివిలు కాలిపోయేవని చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఎఇ గోవిందును ఆదేశించారని తెలిపారు. పనులు పూర్తి కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపిన అక్కడే నివాసం ఉంటున్న జనార్ధన్ రెడ్డి, కాలనీ వాసులు ఎమ్మెల్యేకు, విద్యుత్ శాఖాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

విశ్వజ్ఞానం విద్యతోనే సాధ్యం : తహశీల్దార్

ప్రజాశక్తి - కౌతాళం

విశ్వ జ్ఞానం విద్యతోనే సాధ్యమని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, ఉన్నత విజయాలు సాధించిన ప్రముఖుల వేషధారణతో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. ప్రతిభ హైస్కూల్ యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు, దూరంగా ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని చెప్పారు. కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రతిభ హైస్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్ పీర్, ఉపాధ్యాయులు సయ్యదా సబిహా, జయలక్ష్మి, రామలక్ష్మి, ముంతాజ్, రాజు, పరమేష్, భీమేష్, శిరీష, సునీల్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

ఘనంగా ఆజాద్ జయంతి వేడుకలు

ఆదోని : మొట్టమొదటి భారతదేశ విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవిశెట్టి ప్రకాష్, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఛైర్మన్ ఎమ్ఎమ్‌డి.నూర్ మాట్లాడారు. నెహ్రూ కేబినెట్‌లో విద్యా శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నెట్టేకల్ హనుమంతు, టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షులు హుస్సేన్ బాష, కర్నూలు జిల్లా మైనార్టీ కార్యదర్శి బేగ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కలందర్, సీనియర్ నాయకులు కుప్పగల్ అయ్యప్ప, కల్లుబావి రామన్న, అమరావతి నగర్ రామకృష్ణ, నిజాం, మహబూబ్ బాష, దొడ్డనకేరి లక్ష్మన్న, బల్లేకల్, నరసయ్య, దానప్ప, షేకన్న, బల్లేకల్ రామకృష్ణ పాల్గొన్నారు.

టిటిడి ధార్మిక మండలి సభ్యులుగా సూర్యనారాయణ చార్యులు ఎన్నిక

మంత్రాలయం : టిటిడి ధార్మిక సభ్యులుగా తనకు అవకాశం కల్పించారని పాత్రికేయులు సూర్య నారాయణ చార్యులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 14, 15, 16, 17న మంత్రాలయంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో గోపూజ, కుంకుమార్చన, శ్రీమద్రామాయణం, శ్రీమద్భగవద్గీత ప్రవచనాలు, భజనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తన నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు. శ్రీరాఘవేంద్ర స్వామి మఠం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, సర్పంచి భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, శంకర్ స్వామి, ఆలయ అర్చకులు భీమాచార్యులు, రమణయ్య, మధుసూధనాచార్యులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశామని తెలిపారు.

మహిళపై ఎద్దుల బండి పడి మృతి

కౌతాళం : భర్తతో పాటు పొలం పనులకు వెళ్లిన భార్యపై ప్రమాదవశాత్తు ఎద్దుల బండి పడి మృతి చెందిన సంఘటన మండలంలోని సులేకేరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... పొదలకుంట గ్రామానికి చెందిన బుడదొడ్డి శంకరమ్మ దంపతుల కుమార్తె శివమ్మకు నాలుగు నెలల క్రితం సులేకేరి గ్రామానికి చెందిన వీరేష్‌తో వివాహం చేశారు. శనివారం పొలాలకు ఎద్దుల బండిపై వెళ్లారు. పొలం వద్ద ఎద్దుల బండి ప్రమాదవశాత్తు శివమ్మపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎన్నో ఆశలతో అత్తారింటికి వచ్చిన ఆమె నాలుగు నెలలకే మృతి చెందడంతో రెండు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఉరుకుంద రోడ్డు పనులు ప్రారంభం

కౌతాళం : ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న ఉరుకుంద రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఎరిగేరి నుంచి ఉరుకుంద మీదుగా ఆర్‌అండ్‌బి రోడ్డు పనులు ప్రారంభించారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో రూ.4 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆర్‌అండ్‌బి అధికారులు పేర్కొన్నారు. గత పుష్కరాల సమయంలో నుంచి రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. రోడ్డు గుంతలమయం కావడంతో శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. భక్తులతో పాటు అటు వైపు కామవరం, చిరుతపల్లి, మల్లనహట్టి, చూడి, హాల్వి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు కావడంతో పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 24/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
P. Srinivasa Reddy మరియు 2 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) P. Srinivasa Reddy, S/o. P. Konda Reddy, H.No. 76-111-46-1-A3, Guru Raghavendra Nagar, Bellary Chowrastha, Kurnool.
2) V. Raghavendra Guptha, S/o. V.T. Maddiah, H.No. 44-187, Main Road, Prakash Nagar, Knl.
3) N. Srinivasulu, S/o. N. Durgaiah, H.No. 87-654, Madava Nagar, Kurnool.
4) N. Venkata Ramanamma, W/o. C. Hari Bogesh, Head Master, Primary School, Midthur, Kurnool (Dt). H.No. 87-654, Madava Nagar, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.7,29,521=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 26/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
E. Rama Krishna Reddy మరియు 5 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 6 గురికి నోటీసులు
1) E. Rama Krishna Reddy, S/o. E. Chinnapu Reddy, H.No. 12-118, K.G. Road, Nandikotkur (M), Kurnool (Dt)
2) R. Srinivasa Reddy, S/o. R. Yellanagi Reddy, School, Asst. Z.P.H. School, Damagtla (V), Nandikotkur (M), Kurnool (Dist).
3) A. Maheswara Reddy, S/o. A. Konda Reddy, Asst. Engineer, SRBC Division No. 4, R.S. Road, Kurnool.
4) E. Sulochanamma, W/o. A. Maheswara Reddy, S.G. Teacher, M.P.V.P. School, Bellam Dhoddi (V), Devanakonda (M), Kurnool (Dt.)
5) K. Venkateswarlu, S/o. K. Veeraiah, H.No. 6-108, Anjaneya Nagar, Pagidyala (M), Kurnool (Dt)
6) T. Narayana Reddy, S/o. T. Nagireddy, H.No. 16-46-1A, Subba Rao Peta, Nandikotkur, Kurnool (Dt)
6) T. Vijaya Mohan Reddy, S/o. Tirupathi Reddy, H.No. 4-93, Mandlem (V), Jupadu Banglow (M), Kurnool (Dt.) ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,51,625=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 6 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 27/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
T. Narayan Reddy మరియు 6 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 7 గురికి నోటీసులు
1) T. Narayana Reddy, S/o. T. Nagireddy, H.No. 16-46-1A, Subbarao Peta, Nandikotkur (M), Kurnool (Dt)
2) P. Ayyapu Reddy, S/o. P. Venkata Reddy, School Asst, (Bio-Science) Govt High Schoool, Nandikotkur (Dt)
3) M. Laxmaiah Setty, S/o. M.C. Venkata Subbaiah, H.No. 5-57, Sai Baba Peta, Nandikotkur (M), Kurnool (Dt)
4) P. Krishna Reddy, S/o. P. Ranga Reddy, Health Educatior, (General) P.H.C. Gudur (M), Kurnool (Dt)
5) P. Rama Krishna Reddy, S/o. P. Chinnapa Reddy, H.No. 10-28, Peeru Saheb Peta, Midthur (M), Kurnool (Dt)
6) T. Vijaya Mohan Reddy, S/o. Tirupathi Reddy, H.No. 4-93, Mandlem (V), Jupadu Banglow (M), Kurnool (Dt.)
7) L. Srividya, D/o. L. Sanjeeva Reddy, School Asst. Govt. Town Model High School, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,67,126=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 7 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 29/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
Y. Venkat Reddy మరియు 5 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) Y. Venkata Reddy, S/o. Y.C. Subba Reddy, D.No. 87-1167-A, U/s. Nagi Reddy Revenue Colony.
2) P. Sudhakar Reddy, S/o. P. Rami Reddy, H.No. 14-25C/s. Sai Baba Peta, Nandikotkur (M), Kurnool (Dt)
3) G. Vishnu Vardhan Reddy, S/o. G. Bala Chandra Reddy, D.No. 8-2-685/A/10, Flat No. 105, Oakwood Apartment, Road No. 12, Banjara Hills, Hyderabad.
4) Y. Jayarami Reddy, S/o. Y. Thirupal Reddy, Homeo Physician D.No. 1-8-566, E.K.G. Arcade, RTC X Road, Hyderabad. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.6,42,268=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 20/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
G.Rajeswari మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) G.Rajeswari W/o Y.Prasad, Attendar, Principal Junior Court, Kurnool.
2) N.Hemalatha, W/o Y.Nageswara Rao, S.G.Teacher, M.P.P.School, Bommireddy Pally (V), Veldurthy (M), Kurnool (Dist)
3) P.Mahaboob Basha S/o P.Abdul Latheef, Driver, L.M.Vehicle, D.M.H.O, Kurnool.
4) E.Pratapgoud, S/o E.Venkateswarlu, Driver, L.M.Vehicle, D.M.H.O, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,97,670=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 22/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
N.Srinivasulu మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) N.Srinivasulu, S/o N.Durgaiha, H.No.87-654, Madava Nagar, Kurnool.
2) N.Venkata Ramanamma, W/o C.Hari Bogeswarlu, P.S Head Mastaer, Midthur, H.No.87-654 Madhavanagar, Kurnool.
3) C.Madhavi Latha W/o C.Vijaya Kumar, S.G.Teacher, M.C.P. School, A-Camp, Kurnool.
4) Y.Purusotham reddy, Y.Divakar, Typist, APSPDCL Ltd, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.6,13,433=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 23/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
G.Chandra sekhar మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) G.Chandra sekhar, S/o Late G.Nagaraju, H.No.49/15-A-460, Sriramnagar, Kurnool.
2) V.Joshiraju, S/o V.Stephen, Pharmacist, Grade-II, Govt General Hospital, Kurnool.
3) N.Laxmi Narayana S/o V.Sivaiah Junior inspector/Auditor, Subdivisional co operative office, alur, Kurnool Dist.
4) M.Sethu Shyam Sundar, S/o M.Sada Vijyam Senior Asst, District Supply office, Collectorate, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,53,320=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 15/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
D.Roshan మరియు 2 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 3 గురికి నోటీసులు
1) D.Roshan, S/o D.Ayyaswamy, H.No.49/50A-871-2B, Laxminagar, Kurnool.
2) P.Nagaraju, S/o P.Yerranna, Manager (Production), T.G.V SRAAC LTD Ltd, Gondiparla (V), Kurnool (Dt).
3) G.Chandrasekhar S/o G.Nagaraju, chargeman, Grade - II, T.G.V SRAAC LTD Ltd, Gondiparla (V), Kurnool (Dt). ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.1,26,606=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 3 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 25/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
P. Srinivasa Reddy మరియు 5 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 6 గురికి నోటీసులు
1) P. Srinivasa Reddy, S/o. P. Konda Reddy, H.No. 76-111-46-1-A3, Guru Raghavendra Nagar, Bellary Chowrastha, Kurnool.
2) A. Uma Shankar, S/o. A. Subbanna, Plot No.319R, Central Plaza, Kurnool.
3) N. Srinivasulu, S/o. N. Durgaiah, H.No. 87-654, Madava Nagar, Kurnool.
4) T. Sreedhar Reddy, S/o. T. Rama Chandra Reddy, H.No. 51-967-2, U/S Seetha Ram Nagar, Kurnool.
5) V. Raghavendra Guptha, S/o. V.T. Maddiah, H.No. 44-187, Main Road, Prakash Nagar, Knl.
6) H. Satish Kumar, S/o. H. Rama Roa, H.No. 5-31-1, Banjara Colony, Mamatha Nagar, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.7,29,488=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 6 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 21/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
Y.Nageswara rao మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు
1) Y.Nageswara rao S/o Y.Samvel, Driver, Regional Training Centre, Kurnool.
2) S.Maqbool S/o S.Gafoor, Driver, Regional Training Centre, Kurnool.
3) N.Hemalatha W/o Y.Nageswara rao, S.G.Teacher, M.P.P School, Bommireddy Pally (V), Veldurthy (M), Kurnool (Dist)
4) H.Nixxar Ahmed, S/o H.Jaffar Hussain, L.M.V.Driver, Executive Engineer, R & B Electrical Division, Kurnool.
5) G.Rajeswari W/o Y.Prasad, Attender, Principal Junior Civil Judge, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.1,56,419=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 16/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
J.Ramesh మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు
1) J.Ramesh S/o J.Mohan, H.No.4/70, Panchalingala (V), Kurnool (Dist)
2) E.Anoke Babu S/o E.Bazari, Police Constable, Pc.No.3233, I Town Police Station, Kurnool.
3) J.Prathap S/o J.Mohan, Police Constable, Pc.No.3232, Trafic Police Station, Kurnool.
4) K.Bharath rao, S/o K.Balaswamy, H.No.19-159/A, Opp : Sahara Function Hall, Pebbair, Wanaparthy (District).
5) G.Bhaskar S/o G.Pedda Savaranna, A.C.Mechanic-III, Elctrical Department, S.C.Railways, Hyderabad. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,37,801=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 17/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
P.Suresh మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) P.Suresh S/o P.Mareppa, H.No.87/1392-8, Vasavinagar, Nandikotkur Road, Kurnool.
2) T.Hariprasad rao, S/o T.chinna Naganna, S.G.Teacher, M.P.P. School, Dupadu (V), Kallur (M), KNL (DT).
3) S.Vinay S/o S.Kullayappa, Lecturer, G.Pullaiha, Enganeering Collage and Technology, NDK Road, Kurnool.
4) P.parvathi, W/o M.Subramanyam, Multi Health Asst (F), P.H.C, Kallur (M), Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,22,185=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 18/2023
మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్,
కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్
వర్సెస్
G.Ravi మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్
ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు
1) G.Ravi S/o G.Babu, D.No.3-143, Vengalampally (V), Peapully (M), Kurnool (Dt).
2) K.L.Varaprasad rao, S/o K.Laxminarayana rao, Deputy thasildar, Revenue Department, Nandyal.
3) V.Rahavendra rao, S/o V.Krishnaiah, S.G.Teacher, M.P.P School, Yenvgondla (V), Mahaboob Nagar (Dt).
4) Y.Seshanna, S/o Y.Krishnaiah, H.No.17-147, R.K.Street, Nehuru raod, Kurnool. ...ఆపోనెంట్స్
డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.5,27,353=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది : 28-11-2023
బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

అధికారాల్లేని బాధ్యతలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పాఠశాలల్లో దాదాపుగా 10 సంవత్సరాలకు పైగా ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహించిన మండల ఎంఇఒ-2 పోస్టులు ఇచ్చిన విద్యాశాఖ ఎలాంటి అధికారాలను కట్టబెట్టలేదు. ఇటీవల మండల విద్యాశాఖ అధికారులకు విడుదల చేసిన జాబు చార్ట్ పై ఎంఇఒ- 2లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఇద్దరి ఎంఇఒలకు సమాన అధికారాలు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందు విద్యాశాఖ మండల విద్యాశాఖ అధికారికి అదనంగా మరో పోస్టును ఏర్పాటు చేస్తూ ఎంఇఒ-2 నియమించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 55 మంది సీనియర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించారు. అక్టోబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం మండల విద్యాశాఖ అధికారి 1 , మండల విద్యాశాఖ అధికారి 2లకు సంబంధించిన అధికారాల విభజనపై ఉత్తర్వులను జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం మండల విద్యాశాఖ అధికారి 1 పాఠశాలల పర్యవేక్షణతో పాటు ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు ఉపాధ్యాయులకు సంబంధించిన జీతాల చెల్లింపు ఇతర అంశాలు అన్ని వారికి కట్టబెట్టారు. ఎంఇఒ- 2కు నాడు నేడు పనులు చైల్డ్ ఇన్ఫో, అమ్మ ఒడి ఇతర అంశాలకు సంబంధించి పనులను అప్పగిస్తూ ఉత్తరులను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల పట్ల అనేకమంది రెండో మండల విద్యాశాఖ అధికారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనేక సంవత్సరాల పాటు అకాడమిక్‌లో పనిచేసి ఇప్పుడు కేవలం నాన్ అకాడమిక్ పనులను అప్పగించడం సమంజసం కాదని, విద్యాశాఖ తీరుపై మండిపడుతున్నారు..

విద్యా సంస్థల బంద్ విజయవంతం : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కోరుతూ వామపక్ష విద్యార్థి, యువజన సంఘాలు చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేటు యాజమాన్యాలకు చెందిన విద్యాసంస్థలను మూసివేసి బంద్‌కు సహకరించారు. ఈ బంద్‌కు మద్దతుగా సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు.

అవీ..ఇవీ..అన్నీ..

సాగునీటిని విడుదల చేయడంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై నంద్యాల, గోస్పాడు మండల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసి కెనాల్ నూనెపల్లె ఛానల్ కింద ఉన్న ఆయకట్టు రైతులు కాల్వ వద్దకు భారీగా చేరుకుని గేట్లు తెరిచారు. తమ పంట పొలాలు తడిసేంత వరకు ఇక్కడి నుండి వెళ్లేది లేదని ఆందోళన చేపట్టారు.నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నగర్‌లో సర్వే నెంబరు 489, 490, 495లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేదలు గత 15 సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వెంటనే పట్టాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్‌కు సిపిఎం బృందం వినతిపత్రం అందజేసింది.బిజెపి ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమంపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పాములపాడు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఎఫ్ఐఆర్ కాపీలను దహనం చేశారు. వైఎస్ఆర్ రైతు భరోసా-పిఎం కిసాన్ పథకం సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేశారు. జిల్లాలో 2 లక్షల 33 వేల 969 మంది రైతులకు రూ.96.68 కోట్లు జమ చేశారు. ఆళ్లగడ్డలో వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించారు. సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వైసిపి శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

మండుతున్నాయి..

- 25 శాతం పెరిగిన టపాసుల ధరలు
- కొనుగోలుకు సామాన్యుల అనాసక్తి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

టపాసుల ధరలు మండుతున్నాయి. గతేడాది కంటే 25 శాతం వరకు ధరలు పెరగడంతో టపాసులను కొనేందుకు సామాన్యులు ఆసక్తి చూపడం లేదు. ధరల పెరుగుదలతో వ్యాపారాలపై ప్రభావం పడే అవకాశం ఉంది వ్యాపారస్తులు అంటున్నారు..

దీపావళి అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది కాకపూల వెలుగులు, టపాసుల ఢాం..ఢాం శబ్దాలు. చాలా మంది అవి లేకుండా దీపావళి పండుగ జరుగదు. దీపావళికి కొనుగోలు చేసే టపాసుల ధరలు ఈ ఏడాది మండుతున్నాయి. గతేడాది కంటే 20 నుంచి 25 శాతం వరకూ ధరలు పెరగడంతో సామాన్యులు టపాసులను కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. మరికొంత మంది తక్కువ మొత్తంలో కొనుగోలుతో సరిపెట్టుకుంటున్నారు. చిన్నారుల కోసం 6 రకాల టపాసులు కొనాలన్నా కనీసం రూ.2వేల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. మధ్య రకం స్పార్కిల్స్(కాకరపూలు) గతేడాది రూ.60 నుంచి రూ.70 ఉండగా ప్రస్తుతం రూ.80 నుంచి రూ.90 ఉన్నాయి. చిచ్చుబుడ్డి బాక్స్ గతేడాది రూ.150 ఉండగా రూ.200కు పెరిగింది. పెన్సిళ్లు గతేడాది రూ.120 ఉండగా రూ.170కు పెరిగాయి. తాళ్లు గతేడాది రూ.120 ఉండగా ఈ ఏడాది రూ.150కు పెరిగాయి. 1000 వాలా టపాసులు గతేడాది రూ.350 విక్రయించగా ఈ ఏడాది రూ.450కు విక్రయిస్తున్నారు. రూ.500 వెచ్చిస్తే కనీసం 3 రకాలు కూడా రావడం లేదు. అధిక ధరల వల్ల చాలా దుకాణాల్లో ఫ్యామిలీ ప్యాక్‌లు తేవడమే మానేశారు. నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో టపాసుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 100 స్టాళ్లలో టపాసుల విక్రయాలను ప్రారంభించారు. టపాసుల ధరలు పెరగడంతో వ్యాపారాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

నంద్యాల డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలు

దీపాలకు తగ్గిన గిరాకీ

దీపావళి పేరులోనే ఉండే దీపాలకు గిరాకీ తగ్గింది. అందరూ టపాసుల కొనుగోళ్లకు ప్రాధాన్యతను ఇస్తుండటంతో దీపాలు, మట్టి ప్రమిదల వ్యాపారాలు కొనుగోలుదారులు లేక వెలవెలబోయాయి. గతేడాదితో పోలిస్తే చాలా తక్కువ మొత్తంలో విక్రయాలు జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో దీపాలు, మట్టి ప్రమిదాలు విక్రయించేందుకు చిరు వ్యాపారస్థులు దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది దుకాణాలు పెరగడం, కొనుగోలుదారులు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో విక్రయాలు జరగలేదు. దీంతో ఈ దీపావళికి నష్టాలు మూటగట్టుకోవాల్సిందేనని వ్యాపారులు చెబుతున్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే, డిఆర్ఒ, చైర్మన్ తదితరులు

మౌలానా అబుల్ కలాం సేవలు ఎనలేనివి

- ఆయన ఆదర్శాలకు అనుగుణంగా పాఠశాలలు అభివృద్ధి
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి - జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భారత రత్న మౌలానా అబుల్ కలాం విద్యారంగంలో చేసిన సేవలు ఎనలేనివని, ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఆర్ఏ ఆర్ఎస్ సెంటినరీ హాల్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీల సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అబుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ఆజాద్ గ్రామీణ పేదలు, బాలికలకు విద్య, వయోజన అక్షరాస్యత, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, **మిగతా 6వ పేజీలో...**

15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

- జయప్రదం చేయాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

విజయవాడలో ఈనెల 15న జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభలో పెద్ద ఎత్తున కార్మికులను, కర్షకులను, ప్రజలను కదిలించి జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నాయకులు కె.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ రాష్ట్ర ప్రయోజనాలను ప్రధాని మోడీకి తాకట్టు పెట్టారన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, విభజన హామీలు, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, కడప స్టీల్ ప్లాంట్‌కు నిధులు, వెనకబడిన రాయలసీమకు నిధులు కేటాయించాలని పార్లమెంటులో చట్టం చేసినా అమలు జరగడం లేదన్నారు. ప్రధాని రాష్ట్రానికి ద్రోహం చేసినా పల్లెత్తు మాట మాట్లాడకపోవడం విచారకరమన్నారు. రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఎకరాకు రూ.25 వేలు పంట నష్ట పరిహారం చెల్లించాలని, రైతుల బ్యాంకు అప్పులను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల వలసలు నివారించేందుకు కుటుంబానికి 200 రోజులు ఉపాధి పని కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై, మైనార్టీలపై, మహిళలపై దాడులు, హత్యాచారలు పెరిగిపోయాయని అన్నారు. తమిళనాడు ,కేరళ ,పంజాబ్, తెలంగాణ రాష్ట్రాల్లో గవర్నర్లు పెత్తనాన్ని చెలాయిస్తున్నారని చెప్పారు. నరేంద్ర మోడీ చెప్పినట్లు గవర్నర్లు దేశంలో పని చేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలను అణిచివేసేందుకు ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన నిర్ణయాలను బిజెపి నియమించిన గవర్నర్లు తిరస్కరించడం విచారకరమన్నారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. రాజకీయ ప్రత్యామ్నాయ విధానాల కోసం సిపిఎం రాజకీయ ప్రణాళికను రూపొందించిందని, వాటి అమలు కోసం ఈ నెల 15న విజయవాడలో ఎంబి స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ఆలిండియా కార్యదర్శి సీతారామ్ ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నారని తెలిపారు. బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు ఎం.నాగేశ్వరావు, నాయకులు పి ఓబులేష్, ఎం.కర్ణ, ఉస్మాన్ భాష, ఆంజనేయులు, నాగన్న, రంగమ్మ, హుస్సేనమ్మ, జయరాని, రామిరెడ్డి, ఏసన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ నెల 15న విజయవాడలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిపిఎం డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఇప్పటివరకు ప్రత్యేక హోదా సాధనలో, ప్రాజెక్టులను పూర్తి చేయడంలో, ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించడంలో, నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో, రైతులకు గిట్టుబాటు ధరలు, కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి కావాలంటే ప్రత్యేక హోదా, పరిశ్రమలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.యేసురత్నం, సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, నాయకులు మంజుల, మీనాక్షమ్మ, ఎ.రణధీర్, ఎం.రజాక్, పాములపాడు మండల కార్యదర్శి డి. స్వామన్న, ఆత్మకూరు మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు టి.వెంకటేశ్వరావు, పి.సుధాకర్, ఎన్.స్వాములు, ఎ.సురేంద్ర, షైక్ ఇస్మాయిల్, డి.రామ్ నాయక్, జి.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** ఈ నెల 15న విజయవాడలో జరుగుతున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల నాయకులు ఎన్.స్వాములు, ఎస్.సంజీవ రాయుడు కోరారు. మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో బహిరంగ సభ గోడపత్రికలను విడుదల చేశారు. సిపిఎం నాయకులు ఎన్.దాసు, ఎన్.దేవకుమార్, జి.దాసు, హనుమంతు, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి

ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

ఆల్ ఇండియా సౌత్ జోన్ క్రీడా పోటీలకు శాంతిరాం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - పాణ్యం

ఆల్ ఇండియా సౌత్ జోన్ క్రీడా పోటీలకు శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న రాజంపేటలోని అన్నమాచార్య కళాశాలలో జరిగిన జేఎన్టీయూఏ వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ జట్టు ఎంపికలో కళాశాలకు చెందిన ఈఈఈ విద్యార్థి కే.నారాయణరెడ్డి, సిఎస్‌డికు చెందిన కె.శశికళ్యాణి, సిఎస్ఈ విద్యార్థి ఉదయ్ కిరణ్, ఎంపికయ్యారన్నారు. వీరు కర్ణాటకలో జరిగే ఆలిండియా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారన్నారు. అలాగే ఈ నెల 9న న కడప కెఎస్ఆర్ఎం కళాశాలలో నిర్వహించిన సౌత్ జోన్ వాలీబాల్ ఛాంపియన్ జిప్ జట్టు ఎంపికలో కళాశాలకు చెందిన విద్యార్థి పవన్ కళ్యాణ్ ఎంపికై కేరళలో జరిగే పోటీలలో పాల్గొంటాడన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల ఎండి శివరాం, డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్‌లు అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ చంద్రారెడ్డి, హెచ్ఒడిలు వీరేష్, మల్లికార్జున, రమాదేవి, ఫరూక్, శేషయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

13న పోలీసు స్పందన తాత్కాలిక రద్దు

పజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

దీపావళి పండగ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ నెల 13వ తేదీ సోమవారం జరిగే పోలీసు స్పందన కార్యక్రమం తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు గమనించి రావొద్దని తెలిపారు.

నేడు నేల బెలుం ఆలయంలో టెంకాయల వేలం

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

మండలంలోని బందర్లపల్లె సమీపంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం నేల బెలుం మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నేడు టెంకాయల విక్రయం వేలం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. కార్తీకమాసం వరకు ఆలయం వద్ద టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయించుకోవడానికి వేలం ద్వారా అనుమతించ నున్నట్లు చెప్పారు. ఔత్సాహికులైన వారు ఈ వేలం పాటల్లో పాల్గొనాలన్నారు.

భవిష్యత్తరాలకు తెలుగు వెలుగులు పంచాలి

- తెలుగు భాషా వైభవమే ధ్యేయం : సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు

ప్రజాశక్తి - నంద్యాల

భవిష్యత్తరాలకు తెలుగు వెలుగులు పంచుతూ, తెలుగు భాషా వైభవాన్ని చాటడమే సాహితీ స్రవంతి ధ్యేయమని సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టనంలోని రామకృష్ణ డిగ్రీ కాలేజీలోని మినీ ఆడిటోరియంలో సాహితీ స్రవంతి నంద్యాల శాఖ ఆధ్వర్యంలో 'విద్య - సాహిత్యం' అంశంపై సదస్సు జరిగింది. ప్రధాన వక్తగా జంధ్యాల రఘుబాబు హాజరై మాట్లాడారు. తెలుగు సాహిత్యాన్ని నేటి తరానికే కాదు, భవిష్యత్ తరానికి కూడా అందించాలన్నారు. పాఠశాలల్లో, కళాశాలల్లో వివిధ సాహిత్య కార్యక్రమాలు, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో సాహిత్యాభిలాషను పెంపొందించాలని చెప్పారు. విద్యార్థులు సాహిత్య రచనలు చేసేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం జరిగిన సాహితీ స్రవంతి జిల్లా విస్తత స్థాయి సమావేశంలో సభాధ్యక్షులు శ్రీనివాసమూర్తి మాట్లాడారు. నేటి యువతరానికి తెలుగు భాషా ప్రాముఖ్యతకు, మనిషిలో పతనమవుతున్న మానవీయ విలువలను పెంపొందించేందుకు, తెలుగుభాష పరిరక్షణకు సాహితీ స్రవంతి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ముఖ్య అతిథిగా రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి యువతను సన్మార్గంలో నడిపించేందుకు సరైన దిశానిర్దేశం చేసేలా విస్తృతంగా కార్యక్రమాలు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశలో నడవటానికి రామకృష్ణ విద్యాసంస్థలు ఎల్లప్పుడు తమ సహకారాన్ని అందిస్తా యన్నారు. కళారాధన కార్యదర్శి గౌరవ అతిథి డా.జి రవికృష్ణ మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన కళలను బతికించుకోవాలని కవులకు, రచయితలకు కోరారు. అనంతరం జాతీయ విద్యాదినోత్సవాన్ని పురస్కరించుకొని మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి ముత్తోజ్ వీరబ్రహ్మం, ఆముదాల మురళి, అన్నెం శ్రీనివాసరెడ్డి, మాదాల శ్రీనివాసులు, శేషఫణి, అతిథులు నివాళు లర్పించారు. అతిథులు డా.జి రామకృష్ణా రెడ్డి, డా.జి రవికృష్ణలకు అందించిన ప్రశంసా పద్యసుమాలను డా.వైష్ణవ వేంకటరమణమూర్తి ఆలపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో కవులు నీలకంఠమాచారి, మాబుబాష, నరేంద్ర, మరియదాసు, గద్వాల రామకృష్ణ, కన్నయ్యలు వినిపించిన కవితలు పలువురి ప్రశంసలందుకున్నాయి. కార్యక్రమంలో కవులు, రచయితలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సాహితీ స్రవంతి జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు సభచే ఆమోదింపచేసి ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా యం.శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులుగా అన్నెం శ్రీనివాసరెడ్డి, మాదాల శ్రీనివాసులు, మణిశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డా.నీలం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా శేషఫణి, మహబూబ్ బాష, సరస్వతిలు, కమిటీ సభ్యులు నీలకంఠమాచారి, నరేంద్ర, మరియదాసు, రమేష్, రామచంద్రమూర్తి, సుధీర్, కన్నయ్య, బాబాఫకృద్దీన్, కళ్యాణ్, మధుసూధన్, జనార్ధన్ రెడ్డి, సాహిత్య ప్రస్థానం మాసపత్రిక కోఆర్డినేటర్‌గా రఫిలను ఎన్నుకున్నారు.

అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పిస్తున్న నాయకులు

వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

మౌళిక వసతుల కల్పనే ధ్యేయం

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్

ప్రజలకు మౌళిక వసతులు కల్పించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని 32వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32వ వార్డు నందు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు, ఎండిఎఫ్ నుంచి వచ్చిన నిధులు రూ. 35 లక్షలతో డ్రెయినేజీలు, సిసి రోడ్లు, కల్వర్టులు వేయిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలోని 32 వార్డులకు రూ. 6 కోట్ల 40 లక్షలు స్పెషల్ గ్రాంట్స్ మంజూరు చేశారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కొట్రికె హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, వార్డు కౌన్సిలర్ దారా హరినాథ్ రెడ్డి, వైసిపి నాయకులు బోయ కృష్ణ, సతీష్, కాంట్రాక్టర్ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

పాలస్తీనాపై దాడులు ఆపాలి : సిపిఎం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, అమెరికా యుద్ధోన్మాదాం నశించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సుండిపెంటలోని కాకుల సెంటర్లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమనికి సిపిఎం శాఖ కార్యదర్శి యం.మల్లికార్జున ఆధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మునిపాటి చిన్నమారెన్న మట్లాడారు. భారత ప్రభుత్వం తటస్థ వైఖరిని విడనాడి పాలస్తీనా ప్రజలకు మద్దతు ప్రకటించి సహాయ సహకారాలు అందించాలన్నారు. పాలస్తీనాలో ప్రజలు బ్రతకలేక భయంతో ఇతర దేశాలకు వలస పోతున్నారని, తక్షణమే యుద్ధం ఆపాలన్నారు. పాలస్తీనాలో శాంతి నెలకొల్పేందుకు ఐక్యరాజ్య సమితి చొరవ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు బెనహర్, నాగవేంకటేష్, జి.మల్లికార్జున, ఎ.రాము, బాలరాజు, పి. పౌలయ్య, పి.గాలేయ్య, మౌలాలి, మనోహర్, గంగులు, టి.శ్రీను, జె.వెంకటేష్, డి.మురళి మెహన్, యం.వెంకటేష్ పాల్గొన్నారు.

14 నుండి కార్తీక మాసోత్సవాలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం క్షేత్రంలో ఈ నెల 14వ తేదీ నుండి డిసెంబర్ 12వ తేదీ వరకు కార్తీక మాస ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు తెలిపారు. కార్తీక మాసంలో భక్తులకు చేయవలసిన ఏర్పాట్లపై శనివారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి, ఆయా విభాగాల అధికారులతో ఇఒ ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ క్యూలైన్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవా లన్నారు. మంచినీరు, అల్పాహారం, బిస్కెట్లు అందించాలన్నారు. క్యూలైన్లో శుభ్రత పాటించాలన్నారు. వాహనాలు పార్కింగ్ ప్రదేశాలకు వెళ్లేందుకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలు పాటించేలా చూడాలన్నారు. క్షేత్ర పరిధిలోని మరుగుదొడ్ల శుభ్రతను పాటించేలాచర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ముఖ్య రోజులలో స్వామి అమ్మవారి దర్శనాలపై బ్రాడ్ క్యాస్టింగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అంతకుముందు క్యూ లైన్‌లో శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం, పార్కింగ్ ప్రదేశాలు, టూరిస్ట్ షెడ్లు, కళ్యాణకట్ట డార్మెంటీలను, గణేష్ సదన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, సహాయ కార్య నిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీతో రుణ సదుపాయం

- కెడిసిసి బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

పొదుపు సంఘాలలోని డ్వాక్రా మహిళలకు తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు కేడీసీసీ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం బేతంచర్ల పట్టణంలోని డిఆర్డిఏ, ఐ కెపి, మండల సమైక్య కార్యాలయంలో ప్రాజెక్టు మేనేజర్ అడ్డాకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కేడీసీసీ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉమా మహేశ్వర్ రెడ్డి విజయవాడ, ఏపీ సిఓబి జనరల్ మేనేజర్ విజయ్ భరద్వాజ్, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీదేవిలు హాజరై మాట్లాడారు. సభ్యులకు బ్యాంకు ద్వారా రూ. 10 లక్షల నుండి 20 లక్షల వరకు గ్రూపుల సీనియార్టీని బట్టి తక్కువ వాడితో రుణాలు ఇస్తామన్నారు. కొత్తగా హౌసింగ్ లోన్, ఇంట్రెస్ట్ ఉన్నవారికి కారులోనూ కూడా ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని డ్వాక్రా మహిళా గ్రూపు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు ఆఫీసు అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, ఆఫీస్ సిబ్బంది, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మేనిఫెస్టో అమలు చేస్తాం

- టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - ఆదోనిరూరల్

గత టిడిపి ప్రభుత్వంలో ఉన్న సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగిస్తూ జనసేన, టిడిపి ఉమ్మడి మేనిఫెస్టోను అమలు చేస్తామని టిడిపి ఇన్‌ఛార్జి మీనాక్షి నాయుడు తెలిపారు. శనివారం ఆదోని మండలం బసాపురం గ్రామంలో 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ' నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకే రంగులు మారుస్తూ ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబును కక్షతో అరెస్టు చేయించి జగన్ శునకానందం పొందారని మండిపడ్డారు. ఎన్ని కుట్రలు పన్నినా 2024లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి సీనియర్ నాయకులు బసాపురం రామస్వామి, సత్తన్న, శివరుద్రయ్య, పరశురాం, రమణ, రంగన్న, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న మీనాక్షి నాయుడు

మిగిలిన ఉపకులాలు కనిపించడం లేదా..?

- తెలంగాణలో మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ మాల మహానాడు నిరసన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాల, మాదిగలను విడదీయడానికి తెలంగాణలో మాదిగ విశ్వరూప మహాసభకు వస్తున్న ప్రధాని మోడీకి మిగిలిన ఉపకులాలు కనపడలేదా అని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు రంగయ్య ప్రశ్నించారు. మోడీ పర్యటనను నిరసిస్తూ శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మల్లికార్జున ఖర్గేకు కాంగ్రెస్ పగ్గాలు అప్పగించి కర్ణాటకలో కనివిని ఎరుగని రీతిలో జయకేతనం ఎగురవేసిన బాధను జీర్ణించుకోలేక తెలంగాణాలో మాదిగలపై కపట ప్రేమను ఒలకబోస్తున్నారని తెలిపారు. జెసి.నడ్డా, అమిత్ షా పదవులను మాదిగలకు ఇవ్వగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, ప్రత్యేక హోదా గురించి లక్షల మంది రోడ్లపైకి వచ్చినా కనపడడం లేదని విమర్శించారు. ఓట్ల కోసం ఒక వర్గానికి కొమ్ము కాసి విడగొట్టాడనికి మాత్రం రాష్ట్రానికి వస్తారని దుయ్యబట్టారు. అనంతరం వైఎస్ఆర్ సర్కిల్ నుంచి సోమప్ప కూడలి మీదుగా అంబేద్కర్‌కు వినతి పత్రం ఇచ్చి సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేశారు. మాలమహానాడు నాయకులు రాజోలప్ప, పరమేష్, మునెప్ప, నరసింహులు, గోపాల్, ముని, వెంకటేష్, ఉరుకుంద, బాలు, తుకారాం, కొత్తూరు వీరేష్, హుస్సేని, నరసింహులు, పెద్దయ్య, వీరలింగ పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న మాలమహానాడు నాయకులు

ఆర్‌డిటి ఆధ్వర్యంలో ముళ్ల కంప తొలగింపు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఆర్‌డిటి సేవా సంస్థ ఆధ్వర్యంలో ముళ్లకంపను తొలగించారు. ఎటిఎల్ రియనా ఆదేశాల మేరకు ఆర్‌డిటి, పొదుపు గ్రూపు మహిళలు స్వచ్ఛందంగా ఎస్సీ కాలనీ నుంచి గంజిహల్లి గ్రామానికి, వ్యవసాయ పొలాలకు వెళ్లే దారికి, దళితుల శ్మశాన దారికి ఇరువైపులా ముళ్లకంపను శనివారం తొలగించారు. మహిళలు ప్రతి సోమవారం, మంగళవారం ఒకరోజు శ్రమదానం లాగా 'మన ఊరు.. మనమే బాగుచేసుకుందాం, పరిశుభ్రత పెట్టుకుందాం' అనే నినాదంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా సర్పంచి అరుణ్ కుమార్ హాజరయి వారితో కలిసి ముళ్లకంపను తొలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్‌డిటి పొదుపు మహిళలు ఐక్యతతో స్వచ్ఛందంగా గ్రామానికి సేవా చేయాలని, వారిని ప్రశంసిస్తూ, అభినందనలు తెలిపారు. తెర్నేకల్ ఆర్‌డిటి టీం లీడర్ నరసప్ప, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ముళ్లకంపను తొలగిస్తున్న సర్పంచి అరుణ్ కుమార్

శ్రీమఠానికి వెండి చెంబు విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠానికి అష్ట లక్ష్మీ రూపాలు గల వెండి చెంబును భక్తులు విరాళంగా అందజేసినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం రాఘవేంద్ర స్వామి దర్శనార్థమై కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు చెందిన రాఘవేంద్ర పండయ్ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. శ్రీమఠం పరిపాలనా కార్యాలయంలోని మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావును కలుసుకుని 531 గ్రాములు గల రూ.44,410 విలువ చేసే వెండి చెంబును విరాళంగా ఇచ్చారు. వారికి మెమెంటో అందజేసి ఆశీర్వదించారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన పార్టీలను ఓడించండి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్‌బాబు

ప్రజాశక్తి - గోనెగండ్ల

రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎమ్.డి.ఆనంద్‌బాబు కోరారు. ఈనెల 15న విజయవాడలో నిర్వహిస్తున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన మతోన్మాద బిజెపి, దానికి కొమ్ముకాసే పార్టీలను ఓడించాలని కోరారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాటాలకు ప్రజలు, ప్రజాతంత్ర, విద్యార్థి, కార్మిక నాయకులు కలిసి రావాలని తెలిపారు. ప్రజా సంఘాల నాయకులు కరుణాకర్, నరసింహులు పాల్గొన్నారు. **ఆలూరు**లోని బజారీ హమాలీ కార్మికులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కెపి.నారాయణ స్వామి మాట్లాడారు. సిపిఎం చేపట్టిన ప్రజా రక్షణ భేరి మహా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, కడప స్టీల్ ప్లాంట్, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకుండా ద్రోహం చేసిన కేంద్ర బిజెపిని గద్దె దించాలని కోరారు. బిజెపికి మద్దతు ఇస్తున్న వైసిపి, టిడిపి, జనసేనలకు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని తెలిపారు. సిపిఎం నాయకులు నాగరాజు, వీరేష్, గోవర్ధన్, కార్మికులు పాల్గొన్నారు. **హోళగుంద** బస్టాండ్‌లో గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ముగింపుగా విజయవాడలో కార్మిక, కర్షక, రైతు, ప్రజా ప్రదర్శన, భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాయకులు ఉల్లిగయ్య, తిమ్మప్ప, సలీం, రాఘవేంద్ర, ఇబ్రహీం, ఎల్లప్ప పాల్గొన్నారు.

గోనెగండ్లలో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

ఆలూరులో గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

హోళగుందలో...

15న 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 15న జరిగే 'చలో విజయవాడ'లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. శనివారం ఆటోడ్రైవర్ల యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిఒ 21ని రద్దు చేయాలని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 15న జరిగే 'చలో విజయవాడ'లో ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయని తెలిపారు. యూనియన్ అధ్యక్షులు తిమ్మప్ప, జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.తిమ్మప్ప, కె.ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బి.రాధాకృష్ణ, రవి, వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కార్యదర్శులు హనుమంతు, వెంకటేశ్వర్లు, గోవిందు, రాజు, కృష్ణ, మనోహర్, ప్రభాకర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సిపిఎం బ్యానర్లపైనే ఆంక్షలెందుకు..?

- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోనిలో వివిధ రాజకీయ పార్టీలు, సినిమా, లాభాలు ఆర్జించే సంస్థలు, షాపు వ్యాపార ప్రకటన బ్యానర్లపై లేని ఆంక్షలు ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం బ్యానర్లపై ఎందుకని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న ప్రశ్నించారు. శనివారం ఆదోనిలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలో ఇతర బ్యానర్లు సుమారు 200 వరకు ఉన్నాయని, కేవలం ఈనెల 15న చలో విజయవాడకు సంబంధించిన కేవలం రెండు బ్యానర్లు మాత్రమే ఆటంకంగా ఉన్నాయని మున్సిపల్ (టౌన్ ప్లానింగ్) అధికారులు తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ కమిషనర్ కేవలం సిపిఎంకు సంబంధించిన రెండు బ్యానర్లు మాత్రమే తొలగించమని టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పి ఉండరని తాము భావిస్తున్నామని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే : వైసిపి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఎనిమిదేళ్లుగా ఉన్న సమస్యకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పరిష్కారం చూపారని కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను వైసిపి నాయకులు జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎంపిడిఒ కార్యాలయం సమీపంలో ఉన్న కాలనీలో లోవోల్టేజీ సమస్యతో 8 ఏళ్లుగా ఇబ్బందులు పడుతుండేవారని తెలిపారు. లోవోల్టేజీ సమస్య కారణంగా మోటార్లు, మిక్సీలు, టివిలు కాలిపోయేవని చెప్పారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యను పరిష్కరించాలని విద్యుత్ ఎఇ గోవిందును ఆదేశించారని తెలిపారు. పనులు పూర్తి కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపిన అక్కడే నివాసం ఉంటున్న జనార్ధన్ రెడ్డి, కాలనీ వాసులు ఎమ్మెల్యేకు, విద్యుత్ శాఖాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

విశ్వజ్ఞానం విద్యతోనే సాధ్యం : తహశీల్దార్

ప్రజాశక్తి - కౌతాళం

విశ్వ జ్ఞానం విద్యతోనే సాధ్యమని తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ముందుగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, ఉన్నత విజయాలు సాధించిన ప్రముఖుల వేషధారణతో పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. ప్రతిభ హైస్కూల్ యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు, దూరంగా ఉండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని చెప్పారు. కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రతిభ హైస్కూల్ పూర్వ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అహ్మద్ పీర్, ఉపాధ్యాయులు సయ్యదా సబిహా, జయలక్ష్మి, రామలక్ష్మి, ముంతాజ్, రాజు, పరమేష్, భీమేష్, శిరీష, సునీల్, సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

ఘనంగా ఆజాద్ జయంతి వేడుకలు

ఆదోని : మొట్టమొదటి భారతదేశ విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవిశెట్టి ప్రకాష్, కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఛైర్మన్ ఎమ్ఎమ్‌డి.నూర్ మాట్లాడారు. నెహ్రూ కేబినెట్‌లో విద్యా శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బి.తాయన్న, ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ నెట్టేకల్ హనుమంతు, టౌన్ మైనార్టీ ఉపాధ్యక్షులు హుస్సేన్ బాష, కర్నూలు జిల్లా మైనార్టీ కార్యదర్శి బేగ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కలందర్, సీనియర్ నాయకులు కుప్పగల్ అయ్యప్ప, కల్లుబావి రామన్న, అమరావతి నగర్ రామకృష్ణ, నిజాం, మహబూబ్ బాష, దొడ్డనకేరి లక్ష్మన్న, బల్లేకల్, నరసయ్య, దానప్ప, షేకన్న, బల్లేకల్ రామకృష్ణ పాల్గొన్నారు.

టిటిడి ధార్మిక మండలి సభ్యులుగా సూర్యనారాయణ చార్యులు ఎన్నిక

మంత్రాలయం : టిటిడి ధార్మిక సభ్యులుగా తనకు అవకాశం కల్పించారని పాత్రికేయులు సూర్య నారాయణ చార్యులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. టిటిడి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 14, 15, 16, 17న మంత్రాలయంలోని శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో గోపూజ, కుంకుమార్చన, శ్రీమద్రామాయణం, శ్రీమద్భగవద్గీత ప్రవచనాలు, భజనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తన నేతృత్వంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నట్లు చెప్పారు. శ్రీరాఘవేంద్ర స్వామి మఠం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, సర్పంచి భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, శంకర్ స్వామి, ఆలయ అర్చకులు భీమాచార్యులు, రమణయ్య, మధుసూధనాచర్యులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశామని తెలిపారు.

మహిళపై ఎద్దుల బండి పడి మృతి

కౌతాళం : భర్తతో పాటు పొలం పనులకు వెళ్లిన భార్యపై ప్రమాదవశాత్తు ఎద్దుల బండి పడి మృతి చెందిన సంఘటన మండలంలోని సులేకేరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల వివరాల మేరకు... పొదలకుంట గ్రామానికి చెందిన బుడదొడ్డి శంకరమ్మ దంపతుల కుమార్తె శివమ్మకు నాలుగు నెలల క్రితం సులేకేరి గ్రామానికి చెందిన వీరేష్‌తో వివాహం చేశారు. శనివారం పొలాలకు ఎద్దుల బండిపై వెళ్లారు. పొలం వద్ద ఎద్దుల బండి ప్రమాదవశాత్తు శివమ్మపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఎన్నో ఆశలతో అత్తారింటికి వచ్చిన ఆమె నాలుగు నెలలకే మృతి చెందడంతో రెండు గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఉరుకుంద రోడ్డు పనులు ప్రారంభం

కౌతాళం : ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న ఉరుకుంద రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఎరిగేరి నుంచి ఉరుకుంద మీదుగా ఆర్అండ్‌బి రోడ్డు పనులు ప్రారంభించారు. మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో రూ.4 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు ఆర్అండ్‌బి అధికారులు పేర్కొన్నారు. గత పుష్కరాల సమయంలో నుంచి రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. రోడ్డు గుంతలమయం కావడంతో శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. భక్తులతో పాటు అటు వైపు కామవరం, చిరుతపల్లి, మల్లనహట్టి, చూడి, హాల్వి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరు కావడంతో పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 24/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

P. Srinivasa Reddy మరియు 2 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) P. Srinivasa Reddy, S/o. P. Konda Reddy, H.No. 76-111-46-1-A3, Guru Raghavendra Nagar, Bellary Chowrastha, Kurnool.
2) V. Raghavendra Guptha, S/o. V.T. Maddiah, H.No. 44-187, Main Road, Prakash Nagar, Knl.
3) N. Srinivasulu, S/o. N. Durgaiah, H.No. 87-654, Madava Nagar, Kurnool.
4) N. Venkata Ramanamma, W/o. C. Hari Bogesh, Head Master, Primary School, Midthur, Kurnool (Dt). H.No. 87-654, Madava Nagar, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.7,29,521=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 27/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

T. Narayan Reddy మరియు 6 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 7 గురికి నోటీసులు

1) T. Narayana Reddy, S/o. T. Nagireddy, H.No. 16-46-1A, Subbarao Peta, Nandikotkur (M), Kurnool (Dt)
2) P. Ayyapu Reddy, S/o. P. Venkata Reddy, School Asst, (Bio-Science) Govt High Schoool, Nandikotkur (Dt)
3) M. Laxmaiah Setty, S/o. M.C. Venkata Subbaiah, H.No. 5-57, Sai Baba Peta, Nandikotkur (M), Kurnool (Dt)
4) P. Krishna Reddy, S/o. P. Ranga Reddy, Health Educatior, (General) P.H.C. Gudur (M), Kurnool (Dt)
5) P. Rama Krishna Reddy, S/o. P. Chinnapa Reddy, H.No. 10-28, Peeru Saheb Peta, Midthur (M), Kurnool (Dt)
6) T. Vijaya Mohan Reddy, S/o. Tirupathi Reddy, H.No. 4-93, Mandlem (V), Jupadu Banglow (M), Kurnool (Dt.)
7) L. Srividya, D/o. L. Sanjeeva Reddy, School Asst. Govt. Town Model High School, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,67,126=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 7 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 26/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

E. Rama Krishna Reddy మరియు 5 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 6 గురికి నోటీసులు

1) E. Rama Krishna Reddy, S/o. E. Chinnapu Reddy, H.No. 12-118, K.G. Road, Nandikotkur (M), Kurnool (Dt)
2) R. Srinivasa Reddy, S/o. R. Yellanagi Reddy, School, Asst. Z.P.H. School, Damagtla (V), Nandikotkur (M), Kurnool (Dist).
3) A. Maheswara Reddy, S/o. A. Konda Reddy, Asst. Engineer, SRBC Division No. 4, R.S. Road, Kurnool.
4) E. Sulochanamma, W/o. A. Maheswara Reddy, S.G. Teacher, M.P.V.P. School, Bellam Dhoddi (V), Devanakonda (M), Kurnool (Dt.)
5) K. Venkateswarlu, S/o. K. Veeraiah, H.No. 6-108, Anjaneya Nagar, Pagidyala (M), Kurnool (Dt)
6) T. Narayana Reddy, S/o. T. Nagireddy, H.No. 16-46-1A, Subba Rao Peta, Nandikotkur, Kurnool (Dt)
6) T. Vijaya Mohan Reddy, S/o. Tirupathi Reddy, H.No. 4-93, Mandlem (V), Jupadu Banglow (M), Kurnool (Dt.) ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,51,625=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 6 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 29/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

Y. Venkat Reddy మరియు 5 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) Y. Venkata Reddy, S/o. Y.C. Subba Reddy, D.No. 87-1167-A, U/s. Nagi Reddy Revenue Colony.
2) P. Sudhakar Reddy, S/o. P. Rami Reddy, H.No. 14-25C/s. Sai Baba Peta, Nandikotkur (M), Kurnool (Dt)
3) G. Vishnu Vardhan Reddy, S/o. G. Bala Chandra Reddy, D.No. 8-2-685/A/10, Flat No. 105, Oakwood Apartment, Road No. 12, Banjara Hills, Hyderabad.
4) Y. Jayarami Reddy, S/o. Y. Thirupal Reddy, Homeo Physician D.No. 1-8-566, E.K.G. Arcade, RTC X Road, Hyderabad. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.6,42,268=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 20/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Rajeswari మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Rajeswari W/o Y.Prasad, Attendar, Principal Junior Court, Kurnool.
2) N.Hemalatha, W/o Y.Nageswara Rao, S.G.Teacher, M.P.P.School, Bommireddy Pally (V), Veldurthy (M), Kurnool (Dist)
3) P.Mahaboob Basha S/o P.Abdul Latheef, Driver, L.M.Vehicle, D.M.H.O, Kurnool.
4) E.Pratapgoud, S/o E.Venkateswarlu, Driver, L.M.Vehicle, D.M.H.O, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,97,670=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 22/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

N.Srinivasulu మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) N.Srinivasulu, S/o N.Durgaiha, H.No.87-654, Madava Nagar, Kurnool.
2) N.Venkata Ramanamma, W/o C.Hari Bogeswarlu, P.S Head Mastaer, Midthur, H.No.87-654 Madhavanagar, Kurnool.
3) C.Madhavi Latha W/o C.Vijaya Kumar, S.G.Teacher, M.C.P. School, A-Camp, Kurnool.
4) Y.Purusotham reddy, Y.Divakar, Typist, APSPDCL Ltd, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.6,13,433=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 23/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Chandra sekhar మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Chandra sekhar, S/o Late G.Nagaraju, H.No.49/15-A-460, Sriramnagar, Kurnool.
2) V.Joshiraju, S/o V.Stephen, Pharmacist, Grade-II, Govt General Hospital, Kurnool.
3) N.Laxmi Narayana S/o V.Sivaiah Junior inspector/Auditor, Subdivisional co operative office, alur, Kurnool Dist.
4) M.Sethu Shyam Sundar, S/o M.Sada Vijyam Senior Asst, District Supply office, Collectorate, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,53,320=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 15/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

D.Roshan మరియు 2 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 3 గురికి నోటీసులు

1) D.Roshan, S/o D.Ayyaswamy, H.No.49/50A-871-2B, Laxminagar, Kurnool.
2) P.Nagaraju, S/o P.Yerranna, Manager (Production), T.G.V SRAAC LTD Ltd, Gondiparla (V), Kurnool (Dt).
3) G.Chandrasekhar S/o G.Nagaraju, chargeman, Grade - II, T.G.V SRAAC LTD Ltd, Gondiparla (V), Kurnool (Dt). ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.1,26,606=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 3 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 25/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

P. Srinivasa Reddy మరియు 5 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 6 గురికి నోటీసులు

1) P. Srinivasa Reddy, S/o. P. Konda Reddy, H.No. 76-111-46-1-A3, Guru Raghavendra Nagar, Bellary Chowrastha, Kurnool.
2) A. Uma Shankar, S/o. A. Subbanna, Plot No.319R, Central Plaza, Kurnool.
3) N. Srinivasulu, S/o. N. Durgaiah, H.No. 87-654, Madava Nagar, Kurnool.
4) T. Sreedhar Reddy, S/o. T. Rama Chandra Reddy, H.No. 51-967-2, U/S Seetha Ram Nagar, Kurnool.
5) V. Raghavendra Guptha, S/o. V.T. Maddiah, H.No. 44-187, Main Road, Prakash Nagar, Knl.
6) H. Satish Kumar, S/o. H. Rama Roa, H.No. 5-31-1, Banjara Colony, Mamatha Nagar, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.7,29,488=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 6 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 21/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

Y.Nageswara rao మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1) Y.Nageswara rao S/o Y.Samvel, Driver, Regional Training Centre, Kurnool.
2) S.Maqbool S/o S.Gafoor, Driver, Regional Training Centre, Kurnool.
3) N.Hemalatha W/o Y.Nageswara rao, S.G.Teacher, M.P.P School, Bommireddy Pally (V), Veldurthy (M), Kurnool (Dist)
4) H.Nixxar Ahmed, S/o H.Jaffar Hussain, L.M.V.Driver, Executive Engineer, R & B Electrical Division, Kurnool.
5) G.Rajeswari W/o Y.Prasad, Attender, Principal Junior Civil Judge, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.1,56,419=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 16/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

J.Ramesh మరియు 4 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 5 గురికి నోటీసులు

1) J.Ramesh S/o J.Mohan, H.No.4/70, Panchalingala (V), Kurnool (Dist)
2) E.Anoke Babu S/o E.Bazari, Police Constable, Pc.No.3233, I Town Police Station, Kurnool.
3) J.Prathap S/o J.Mohan, Police Constable, Pc.No.3232, Trafic Police Station, Kurnool.
4) K.Bharath rao, S/o K.Balaswamy, H.No.19-159/A, Opp : Sahara Function Hall, Pebbair, Wanaparthy (District).
5) G.Bhaskar S/o G.Pedda Savaranna, A.C.Mechanic-III, Elctrical Department, S.C.Railways, Hyderabad. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.2,37,801=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 5 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 17/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

P.Suresh మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) P.Suresh S/o P.Mareppa, H.No.87/1392-8, Vasavinagar, Nandikotkur Road, Kurnool.
2) T.Hariprasad rao, S/o T.chinna Naganna, S.G.Teacher, M.P.P. School, Dupadu (V), Kallur (M), KNL (DT).
3) S.Vinay S/o S.Kullayappa, Lecturer, G.Pullaiha, Enganeering Collage and Technology, NDK Road, Kurnool.
4) P.parvathi, W/o M.Subramanyam, Multi Health Asst (F), P.H.C, Kallur (M), Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.4,22,185=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్ కర్నూలు
డిస్ప్యూట్ నెంబరు : 18/2023

మెస్సర్స్ శ్రీ రామ్ రాఘవేంద్ర చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, కర్నూలు బ్రాంచి. ...డిస్ప్యూటెంట్

వర్సెస్

G.Ravi మరియు 3 ఇతరులు. ...ఆపోనెంట్స్

ఆపోనెంట్స్ 1 నుండి 4 గురికి నోటీసులు

1) G.Ravi S/o G.Babu, D.No.3-143, Vengalampally (V), Peapully (M), Kurnool (Dt).
2) K.L.Varaprasad rao, S/o K.Laxminarayana rao, Deputy thasildar, Revenue Department, Nandyal.
3) V.Rahavendra rao, S/o V.Krishnaiah, S.G.Teacher, M.P.P School, Yenvgondla (V), Mahaboob Nagar (Dt).
4) Y.Seshanna, S/o Y.Krishnaiah, H.No.17-147, R.K.Street, Nehuru raod, Kurnool. ...ఆపోనెంట్స్

డిస్ప్యూట్ బాకీమొత్తం రూ.5,27,353=00 రాబట్టుకొనుటకుగాను మీ పైన దాఖలు చేసి డిస్ప్యూట్‌లో 1 నుండి 4 వ ఆపోనెంట్స్ అయిన మీరు 28-11-2023వ తేది రోజున ఉదయం 11.00 గంటలకు మీరుకాని మీ తరపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల సదరు డిస్ప్యూట్ దావా కేసు మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 28-11-2023

బై ఆర్డర్ ఆఫ్ ది డిప్యూటి రిజిష్టర్ ఆఫ్ చిట్స్/ అర్బిట్రేటర్, కర్నూలు.